క్లుప్తంగా

ఐటీ హబ్ ఏర్పాటు చేయాలి


మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న అతహర్

భువనగిరిటౌన్ : భువనగిరిలో ఐటీ హబ్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆదివారం అతహర్ వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీ హబ్ ఏర్పాటు చేయాలని ఎన్నో నిరసన కార్యక్రమాలు చేపట్టినా గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా భువనగిరిలో ఐటీ హబ్ ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తంగెళ్లపల్లి రవికుమార్, పోత్నక ప్రమోద్ కుమార్, బర్రె జహంగీర్, బీసుకుంట్ల సత్యనారాయణ, మజహార్, ఎడమ ప్రవీణ్, పడిగెల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో లింగమంతుల స్వామి బోనాలు

గుండాల : భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో యాదవులు లింగమంతులస్వామి, చౌడమ్మలకు ఆదివారం బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో పెద్ద గొల్ల మాదరబోయిన అంజయ్య, ప్రహరిగొల్ల దేవనబోయిన లింగయ్య, వర్రె యాదయ్య, దేవనబోయిన కొమురయ్య, మేకల నాగమల్లు, అయిలుమల్లు, బలిజె ఉప్పలయ్య, సంగు మల్లయ్య, రామనర్సయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీఅయ్యప్పస్వామి విగ్రహం ఊరేగింపు

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలో శ్రీఅయ్యప్పస్వామి విగ్రహాన్ని భక్తసమాజం ఆధ్వర్యంలో ఆదివారం మకర విలక్ పురస్కరించుకొని ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్ప భక్త సమాజం గౌరవ అధ్యక్షుడు రాపోలు రాంచంద్రం, గంగపురం వెంకటేశం, బొడిగె బాబు, ఎన్నం శివకుమార్, భారత లవకుమార్, చిల్వేరు బాల్‌నర్సింహ, జెల్ల వెంకటేశం, ఆడెపు అరవింద్, పగిడిమర్రి రాజు, ఆడెపు రాము, వేముల శ్రీనివాస్, సూరెపల్లి శ్రీనివాస్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో ఆదివారం రెడ్డి సంక్షేమ సంఘం 2024 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జమ్ముల కృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు లింగాల జయపాల్‌రెడ్డి, రైల్వే బోర్డు మెంబర్ కొణతం నాగార్జున్‌రెడ్డి, నాయకులు టి.మేఘారెడ్డి, పైళ్ల నర్సిరెడ్డి, ముప్ప వెంకట్‌రెడ్డి, జక్కా మోహన్‌రెడ్డి, కదారు నర్సింహారెడ్డి ఉన్నారు.

ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలి

తుర్కపల్లి : దేశంలో దోపిడీ రహిత సమసమాజ నిర్మాణం కోసం ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ అన్నారు. ఆదివారం మండలంలోని దత్తాయపల్లిలో ఎరుకల కుమారస్వామిగౌడ్ 32వ వర్ధంతి సందర్భంగా ఆయన స్మారకస్థూపం వద్ద పార్టీ నాయకులు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, ఉపసర్పంచ్ గొప్ప సిద్దారెడ్డి, కృష్ణ, లింగమ్మ, శ్రీనివాస్, ప్రవీణ్, కరుణాకర్, రాజయ్య, మహేందర్, యాదగిరి, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వైద్యులు

భువనగిరిటౌన్ : జిల్లా కేంద్రంలోని వైద్యులు నకిలి మందులను ప్రోత్సహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని శివసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పట్టణంలో శివసేన ఆధ్వర్యంలో ఒక రోజు దీక్ష చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఫార్మసీ సర్టిఫికెట్ ఉన్న వాళ్లే మెడికల్‌షాపుల్లో మందులు విక్రయించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఊదరి బాలబల్లేష్, బండారి సుమన్, ఎడ్ల నరేష్, స్వామి, శ్రీకాంత్, బాలమణి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం


గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

భువనగిరి క్రైం: భువనగిరి మండలం రాయిగిరి సమీపంలోని మల్లన్నగుడి ప్రాంతంలోని యాదగిరిగుట్ట రోడ్డుపై ఓ వ్యక్తి మృతదేహం ఆదివారం లభ్యమైంది. స్థానికులు గుర్తించి ఇచ్చిన సమాచారం మేరకు రూరల్ ఎస్ఐ సంతోష్‌కుమార్ ఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుడికి సుమారు 35 నుంచి 40 ఏళ్లు ఉండొచ్చని, నలుపు, తెలుపు గీతల షర్ట్, గులాబీ రంగు గల టవల్, ఎరుపు రంగు నెక్కరు ధరించి ఉన్నాడు. మృతదేహాన్ని భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ తెలిపారు.

ఘనంగా భోగి సంబరాలు

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఆదివారం భోగి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో యువకులు, మహిళలు, చిన్నారులు భోగి మంటలు వేశారు. అనంతరం తెల్లవారు జామున మహిళలు, యువతులు తమ ఇళ్ల ఎదుట వివిధ రంగులతో ముగ్గులు వేశారు. ముగ్గులో భోగి పండ్లు, నవధాన్యాలు వేసి ప్రత్యేకంగా పూజలు చేశారు. చిన్నారులకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు.

– సాక్షి నెట్‌వర్క్


చౌటుప్పల్ పట్టణంలో భోగి మంటలు వేసి కేరింతలు కొడుతున్న యువకులు, చిన్నారులు


బొమ్మలరామారం : సాయిధామం ఆశ్రమంలో ఏర్పాటు చేసిన బొమ్మలకొలువు


మోత్కూరులో భోగి మంటలు వేస్తున్న కాలనీవాసులు


యాదగిరిగుట్ట రూరల్ : చొల్లేరులో ముగ్గు వేస్తున్న జెడ్పీటీసీ తోటకూరి అనురాధ


ఆత్మకూరు(ఎం)లో ముగ్గులను పరిశీలిస్తున్న నిర్వాహకులు


రామన్నపేటలో భోగి మంటలు వేస్తున్న యువకులు


ఆత్మకూరు(ఎం)లో భోగి మంటలు..


రాజాపేట : కాల్వపల్లిలో ముగ్గు వేస్తున్న యువతి


మోత్కూరులో రైతు పండుగ ముగ్గు వేస్తున్న యువతి

తెలంగాణ సంస్కృతికి ముగ్గుల పోటీలు ప్రతీక


భువనగిరి : ముగ్గుల పోటీల్లో పాల్గొన్న యువతులు, మహిళలు

మోత్కూరు : తెలంగాణ సంస్కృతికి ముగ్గుల పోటీలు ప్రతీక అని ఫిర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి అన్నారు. ప్రజాభారతి సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆదివారం పట్టణంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బహుమతుల ప్రధానోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు దేవినేని అరవింద రాయుడు, మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి, బహుమతుల దాతలు ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మొగుళ్లపల్లి సోమయ్య, మిషన్ భగీరథ డీఈఈ మర్రి శాంతకుమారి, అల్లాడి సోమేశ్వర్, వారాల యాదగిరి, కోశాధికారి ఎస్ఎస్.చారి, మర్రి జయశ్రీ, బోళ్ల హన్మంతు, కోమటి మత్స్యగిరి, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : పట్టణంలోని రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి, జననీ ఫౌండేషన్ చైర్మన్ పడమటి జగన్మోహన్ రెడ్డి సౌజన్యంతో స్థానిక హౌజింగ్ బోర్డు కాలనీలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఆగేశ్వర్‌రావు, అసిస్టెంట్ గవర్నర్ చెన్న లక్ష్మణ్, మాజీ అధ్యక్షుడు శెట్టి బాలయ్యయాదవ్, గడ్డం జ్ఞానప్రకాష్‌రెడ్డి, బండారు శ్రీనివాస్‌రావు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజానాట్యమండలి అధ్వర్యంలో..

ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో పట్టణంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో విజ్ఞాన దర్శిని రాష్ట్ర అధ్యక్షుడు రమేష్, జిల్లా కార్యదర్శి ముత్యాలు, సీపీఎం పట్టణ కార్యదర్శి బర్ల వెంకటేష్, నాయకులు కృష్ణ, నిఖిలేశ్వర్, అజయ్‌సింగ్, భీమ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేక అశోక్‌రెడ్డి, వైస్ఎంపీపీ నాగటి ఉపేందర్, ఎంపీటీసీ ఎర్రోళ్ల లక్ష్మమ్మ, మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్, ఆవనగంటి నాగేష్, గాదె నరేందర్, హన్మంత్, లెనిన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.


రామన్నపేట : బహుమతుల పంపిణీ


మోత్కూరులో బహుమతులతో మహిళలు, నిర్వాహకులు

యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి


సంస్థాన్ నారాయణపురం : క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే


చౌటుప్పల్ : జైకేసారంలో వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న సీఐ దేవేందర్

సంస్థాన్ నారాయణపురం : యువకులు చదువు తో పాటు క్రీడల్లోనూ రాణించాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించే మునుగోడు నియోజకవర్గ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు ఆయన బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు దోనూరు జైపాల్‌రెడ్డి , గుడిమల్కాపురం ఎంపీటీసీ శివరాత్రి కవితాసాగర్, జక్కిడి ధనవంత్ రెడ్డి పాల్గొని స్పాన్సర్స్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మద్యం బెల్ట్ షాప్‌లో నిషేధంపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, బెల్ట్ షాపులు నిర్వహించే వారి సమాచారం అందజేస్తే రూ. 2వేల నజరానా అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచులు సుర్వి యాదయ్య, మన్నే చిత్రసేనారెడ్డి, సామల భాస్కర్, దోనూరు శేఖర్ రెడ్డి, శ్రీనునాయక్ , దోడ యాదవ రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య, లారీ బిక్షం, సత్తిరెడ్డి , ఇంద్రసేనారెడ్డి , గోవర్ధన్‌రెడ్డి, వెంకటేష్, వెంకటేశం తదితరులున్నారు.

ముగ్గులు, వాలీబాల్ పోటీలు

మండలంలోని పుట్టపాక గ్రామంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో మర్రి నర్సిరెడ్డి స్మారక ట్రస్ట్ సహకారంతో ఆదివారం ముగ్గులు, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మర్రి వసంతనర్సిరెడ్డి, ఐతగోని విజయ్, దొంతగోని పెద్దులు, వర్కాల చంద్రశేఖర్, మర్రి మహేందర్‌రెడ్డి, నాగమణిశంకర్, రాములు, గాలయ్య తదితరులున్నారు.

ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించాలి

వలిగొండ : ప్రభుత్వం గ్రామీణ స్థాయి క్రీడలను ప్రోత్సహించాలని డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు అన్నారు. ఆదివారం మండలంలోని పులిగిల్లలో సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ క్రీడలు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ జక్కా వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ బండారు ఎల్లయ్య, వేముల జ్యోతి బస్, సిర్పంగి స్వామి, సుదర్శన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఘనపతిరెడ్డి, చంద్రమౌళి, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలి

రామన్నపేట : యువత క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలని ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ జిల్లా నాయకుడు తాటిపాముల శేఖర్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని వెల్లంకిలో ఎస్‌హెచ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో విజేతలకు సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి, మాజీఎంపీటీసీ తాటిపాముల శేఖర్‌గౌడ్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పున్న వెంకటేశం, నాయకులు ఎడ్ల నరేందర్‌రెడ్డి, తాటిపాముల కిరణ్‌కుమార్, ఎర్రోళ్ల నర్సింహ, సాగర్ల సాయి, ఆవనగంటి మహేష్, నిర్వాహకులు పోచబోయిన సాయి, రజనీకాంత్, శివ, సాయి, హేమంత్ పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

భువనగిరి రూరల్ : క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని ఎంపీటీసీ కంచి లలిత మల్లయ్య పేర్కొన్నారు. మండలంలోని వీరవెల్లిలో సంక్రాంతి సందర్భంగా కంచి నరేష్ జ్ఞాపకార్థం ఆదివారం క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ తంగలపల్లి కల్పన, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కంచి మలయ్య, కంచి ఏలేశ్వర్, కంచి మహేష్, నరేష్, శ్రీకాంత్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

చౌటుప్పల్ : క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని, గ్రామాల్లో నిర్వహించే క్రీడా పోటీలతో ఎన్నో రకాల ప్రయోజనాలు ఉంటాయని సీఐ దేవేందర్ అన్నారు. ఆదివారం మండలంలోని జైకేసారం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేశం, ఉపాధ్యక్షుడు పల్లె మధుకృష్ణ, నాయకులు రాగీరు కిష్టయ్య, బొడిగె లింగస్వామి, పొట్ట శ్రీనివాస్, సాయి, లింగస్వామి, రాకేష్, నరేష్, రాముడు, సుందర్, బాపూజీ, నవీన్, రాజు, తదితరులు పాల్గొన్నారు.


సంస్థాన్ నారాయణపురం : విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు


వలిగొండ : పులిగిల్లలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న నాయకులు

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : యువత ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని సర్పంచ్ దొడ్డి అలివేలు అన్నారు. ఆదివారం మండలంలోని ఇంద్రియాల గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 సంయుక్త ఆధ్వర్యంలో శీతాకాల ప్రత్యేక శిబిరంలో భాగంగా గ్రామంలో ఓటుహక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు దుర్గం సాయివర్ధన్, వి.జ్యోతి, అధ్యాపకురాలు అనసూయ, యువకులు మొగిలిపాక మహేశ్, రెవెల్లి శివకుమార్, నక్క అరవింద్, అరుణ్, మధు, యాట శివ, చరణ్, అక్షయ్, కన్ని, నవకార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా గోదాదేవి కల్యాణమహోత్సవం


వలిగొండ : శ్రీమత్స్యగిరి ఆలయంలో తాళి చూపిస్తున్న వేద పండితులు


ఆలేరురూరల్ : గోదాదేవి కల్యాణంలో తాళిబొట్టు చూపుతున్న అర్చకులు, పాల్గొన్న భక్తులు


మోత్కూరులోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో కల్యాణంలో పాల్గొన్న భక్తులు

వలిగొండ : మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ అనుబంధ దేవాలయంలో ఆదివారం శ్రీ గోదా రంగనాథస్వామి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం మండలకేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీగోదారంగనాథస్వామి కల్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేస్ దంపతులు, జెడ్పీటీసీ వాకిట పద్మా అనంతరెడ్డి, ఎంపీటీసీ సామ రాంరెడ్డి దంపతులు, భువనగిరి ఆర్డీఓ అమరేందర్ దంపతులు, కుంభం విద్యాసాగర్ రెడ్డి, రామలింగా రెడ్డి దంపతులు, స్థానిక సర్పంచ్ బోళ్ల లలితా శ్రీనివాస్, కుంభ వెంకట పాపిరెడ్డి, బచ్చు శ్రీనివాస్, కిష్టయ్య, ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహన్‌బాబు, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ఆలేరు రూరల్ : పట్టణంలోని శ్రీలక్ష్మీగోదాసమేత శ్రీరంగనాయకస్వామి దేవాలయంలో ఆదివారం రాత్రి గోదాకల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో మోటుపల్లి పవన్‌కుమారాచార్యులు, ఆలయ అర్చకులు మంగళగిరి శేషగిరి, వరదరాజు పాల్గొని కల్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా గోదా రంగనాయకుల కథతో రూపొందించిన నృత్యాలను పలువురు విద్యార్థులు, కళాకారిణులు ప్రదర్శించి ఆకట్టుకున్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని వెంకటేశ్వర కాలనీ, బుజిలాపురంలో గల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయాల్లో మండలంలోని దాచారం గ్రామంలో శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో గోదాదేవి రంగనాయకుల కల్యాణం ఆదివారం కనుల పండువగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ అండెం రజితరాజిరెడ్డి, మాజీ సర్పంచ్ కడమంచి వస్తాద్, మల్లయ్య, యాదగిరి, మోత్కూరు ఆలయ కమిటీ అధ్యక్షుడు సోలిపురం చంద్రారెడ్డి, కౌన్సిలర్ రజిత, నర్సయ్య, మల్లేషం పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం శ్రీగోదాదేవి రంగనాథస్వామి కల్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సాయికిరణ్‌చార్యులు, యాదగిరి, పవన్‌చార్యులు శ్రీగోదాదేవికి తరుప్పావై పర్వాలు, పాశుర పఠనం వైష్ణవ సంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. అనంతరం ఆలయంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చింతకింది రామదాసు, వైస్‌చైర్మన్ రాచకొండ స్వామి, సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్, ఎంపీటీసీ బుడిగె రేణుక పెంటయ్యగౌడ్, మహిళలు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే

మండలంలోని రఘునాథపురంలో ఆదివారం నిర్వహించిన గోదా రంగనాయకుల కల్యాణంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆలయ అభివృద్ధికి రూ.50వేల చెక్కు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి, సిరిపురం శ్రీ సీతారామాంజనేయస్వామి దేవాలయంలో ఆదివారం గోదాదేవి సమేత శ్రీ రంగనాథస్వామి కల్యాణ మహోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. అనంతరం రామన్నపేటలో భక్తులకు అన్నదానం చేశారు. వేడుకల్లో అర్చకులు గోపాలచారి, రవికుమార్, గోపిచార్యులు ఎంపీటీసీ బడుగు రమేష్, ఆలయ చైర్మన్ లవనం ఉపేందర్, అప్పం రామేశ్వరం, కట్ట దశరథరెడ్డి, జెల్ల వెంకటేశం, రమేష్, లింగయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని కనుముకుల గ్రామంలో శ్రీగోదాదేవి పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస మహోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం శ్రీగోదారంగనాథుల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దంపతులు, దేవాలయ నిర్మాణ ధర్మకర్తలు కోట పుష్పలత మల్లారెడ్డి, సర్పంచ్ కోట అంజిరెడ్డి, ఉపసర్పంచ్ పాక నర్సింహ తదితరులు పాల్గొన్నారు. పట్టణ కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో రాత్రి వైస్ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, కవిత దంపతుల సౌజన్యంతో శ్రీ రంగనాయకస్వామి, గోదాదేవి కల్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ అంకం యాదగిరి, ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.


భూదాన్‌పోచంపల్లి : కనుముకులలో గోదాదేవి కల్యాణాన్ని జరిపిస్తున్న అర్చకులు


రామన్నపేట : సిరిపురంలో తాళిబొట్టు చూపిస్తున్న అర్చకుడు


రాజాపేట : రఘునాథపురంలో గోదారంగనాయక కల్యాణంలో పాల్గొన్న భక్తులు

ఇంటింటికీ శ్రీరాముడి అక్షింతల పంపిణీ

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని శివారెడ్డిగూడెంలో ఆదివారం అయోధ్య శ్రీరాముడి అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వారాల అమృత ధర్మారెడ్డి, రైతు విభాగం మండల అధ్యక్షుడు వారాల రాంచంద్రారెడ్డి, రామాలయం చైర్మన్ బొక్క మల్లారెడ్డి పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని ముశిపట్ల, పాలడుగు గ్రామాల్లో ఆదివారం అయోధ్య రాముల వారి అక్షింతలు ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో దొంతి నర్సిరెడ్డి, దశరథ, రాజశేఖర్ పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని పెద్దపడిశాల, వంగాల, వస్తాకొండూర్ గ్రామాల్లో శ్రీరాముడి అక్షింతలను ఆదివారం ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రావుల మల్లేష్, పాల అబ్బులు, ఉపసర్పంచ్ నర్సిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

రామన్నపేట : వఅయోధ్య శ్రీరాముడి అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ మాజీ చైర్మన్ జెల్ల మార్కెండేయులు, కూనూరు శ్రీనివాస్, లింగయ్య పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని మేడిపల్లి, మైసిరెడ్డిపల్లి, తిర్మలగిరి గ్రామాల్లో ఆదివారం అయోధ్య రామయ్య అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి ధామం పీఠాధిపతి రామానంద ప్రభూజీ పాల్గొని అక్షింతలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సుర్వి గోవింద్‌గౌడ్, అశోక్, బొమ్మకంటి మల్లేష్, అరుణ శ్రీనివాస్, లతనర్సింహ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండలంలోని పలు గ్రామాల్లో అయోధ్య అక్షింతలను ఆదివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సామ వరలక్ష్మి, ఉప్పలయ్య, లలిత, వెంకటమ్మ, మాధవ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండలంలో పలు గ్రామాల్లో ఆదివారం రామయ్య అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వల్లంభట్ల మధుసూదనాశర్మ, నాగయ్య, వెంకటాచార్యులు ఉన్నారు.

చౌటుప్పల్ : మండల పరిధిలోని తూర్పుగూడెం, సింగరాయచెరువు గ్రామాల్లో ఆదివారం శ్రీరాముడి అక్షింతలను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో సర్పంచ్ బూరుగు చంద్రకళకృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ బోరెం ప్రకాష్‌రెడి పాల్గొన్నారు.

మోటకొండూర్ : మండల కేంద్రంలో ఆదివారం శ్రీరాముడి అక్షింతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మణికంఠశర్మ, శ్రీలత పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని ఆరెగూడెం గ్రామంలో ఆదివారం శ్రీరాముడి అక్షింతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తడకమళ్ల శ్రీధర్, సాయికుమార్, విగ్నేష్, వంగూరి శ్రీశైలం , లింగస్వామి, ఎదుటి తిరుమల్లేష్, నర్సింహ తదితరులు ఉన్నారు.

వలిగొండ : మండలంలోని టేకులసోమవారం, అక్కంపల్లి గ్రామాల్లో ఆదివారం అక్షింతలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచులు చేగూరి భిక్షపతి, పడమటి జగన్మోహన్‌రెడ్డి, పనుమటి దామోదర్‌రెడ్డి, అభిరామ్, రంజిత్, సైదులు తదితరులు పాల్గొన్నారు.